కథ

"ఇంకా ఎంతసేపని అలా వీధి గుమ్మం పట్టుకొని కాపలా కాస్తారు?... ఇంట్లోకి రండి!"

"అది కాదే తాయారూ!... మస్తానొచ్చే టైమయింది కదా!... ఈరోజన్నా పెద్దాడి ఉత్తరమొస్తుందేమోనని "

"అయ్యో రామా!... ఉత్తరం వస్తే లోపలకొచ్చి యివ్వడుటండీ! ... అంతా మీ చాదస్తం గానీ "

"అంతేనంటావా?"

"అంతేకాక యింకెంతండీ!... డాక్టరు గారేం చెప్పారు?... అనవసరంగా ఆందోళన పడొద్దని చెప్పారా?"

"నేనేం ఆందోళన పడ్డంలేదే! ... ఊరికే అరుగుమీద కూర్చున్నా!... సరే! నీ మాటెందుక్కాదనాలి!... నడు!"

"నిదానంగా రండి. హైరానపడకుండా!"


"అడిగోనేవ్!... తాయారూ!... మస్తానొస్తున్నాడు!... ఏం మస్తాన్?... ఇవ్వాలన్నా ఉత్తరం యిస్తావా?"

"వస్తే యివ్వకుండా వెడతాడా ఏమిటండీ!... ఏం మస్తాన్!... ఏమన్నా ఉన్నాయా?"

"ఉంది... బావ్మగారూ!... ఇదిగో." అంటూ కవరందించి వెళ్లాడు మస్తాన్!

"ఏదీ.. యిలా ఇవ్వవే తాయారూ!... ఎక్కడ్నించి?.. పెద్దాడి దగ్గర్నుంచేనా?"

"అవునండీ!... శేఖర్ దగ్గర్నుంచే... నేను చదివి వినిపిస్తానుండండి!.. నాన్నగార్కి, మీరు రాసిన లెటర్ అందింది. మీ ఆరోగ్యం గురించి రాశారు, చెస్ట్‌లో స్లైట్‌గా పెయినొచ్చిందని!



# తెల్లకాకి

సోమంచి రామం

అంతమాత్రానికే బైపాస్ సర్జరీ అవసరముండదు. ప్రతి చిన్న విషయానికే మీరాందోళన పడతారు. ఆ బైపాస్ సర్జరీ యిక్కడే చేయించుకోవాలనేం లేదు. ఇప్పుడు ఇండియాలో కూడా బాగా చేస్తున్నారు. పైగా యిక్కడికి రావాలంటే ఈ జర్నీ మీరు చేయలేరు. అందుకని హైదరాబాద్‌లో నా ఫ్రెండుకు లెటరు రాస్తాను. అవసరమనుకుంటే అతనే ఆపరేషన్ టేకప్ చేస్తాడు! ఫీజు గురించి వర్రీ కాకండి! ... నేను పంపే ప్రయత్నం చేస్తాను... ఈలోగా ఆ యిల్లు బేరం పెట్టేయండి! .. తర్వాత అమ్మా, మీరూ యిక్కడకొచ్చేద్దురుగాని... మీ ఆరోగ్యం జాగ్రత్త..."

"చూశావా తాయారూ!... నా పెద్ద కొడుకు నాకెంత పెద్ద ఉత్తరం రాశాడో!"

"ఎందుకండీ అనవసరంగా అలా బాధపడతారు?... వాడేం తప్పు రాశాడు!... నిజమేగా!" దూరం ప్రయాణం చేయటం మీ ఆరోగ్యానికి మంచిదికాదని రాశాడు!... నిజమేగా!"

"అవున్లే!... పదిసెకన్లలో వాడి రూపానికి నేను కారకుడ్నైతే, ఈ రూపానికి ప్రాణం పోసి, నువ్వు పదినెలలు మోశావు!... పేగుతెంచుకొని పుట్టిన బిడ్డకదూ... వాడిలో నీకే దోషం కనబడనీకుండా చేస్తోంది నీ కడుపుతీపి!... అష్టకష్టాలుపడి వాడ్ని డాక్టరు చదివించింది ఎందుకే?... చెప్పు.. తాయారూ!... కన్నతండ్రికి వైద్యం చేయించడానికి యింకో డాక్టరుకు రికమండేషన్ లెటరిస్తానంటాడా? ... తాయారూ! ... అసలు... వాడు... వాడు.."

"అదిగో.. అదే మీ దగ్గరున్నది!.. మాట్లాడితే ఉద్రేకపడిపోతారు!.. ఎక్కడైతేయేం ఆపరేషను?"

"అది కాదే!... ఫీజు పంపే ప్రయత్నం చేస్తాడట!.. చూశావా!... అంతకన్నా ఇవాళో, రేపో, ఓ యాభైవేలు డ్రాఫ్టు పంపుతున్నా నాన్నగారూ అని రాసుంటే ఎంత సంతోషించేవాడ్ని!"

"ఎందుకండీ అనవసరంగా ఆందోళనపడతారు!... వాడి యిబ్బందులేవో వాడికుంటాయి."

"కాదు తాయారూ!... వాడికి పంపే ఉద్దేశ్యం లేదు.. లేకపోతే ఈలోగా యిల్లు బేరం పెట్టేయమని సలహా యెందుకిస్తాడు?... ఈ కొంప కూడా లేకపోతే... మనం ... మనం... ఏమైపోతామే?"

"అదిగో ఆవేశపడిపోతున్నారు... ముందు ఈ మాత్ర వేసుకోండి!... ఆ.. ఇక ఆ సంగతి మర్చిపోండి!.. అయినా యిన్నాళ్లూ వాళ్లు పెడితేనే మనం బతికామా?... రండి!... నాలుగు మెతుకులు తిని, కాస్సేపు కళ్లు మూసుకొని ప్రశాంతంగా నిద్రపోదురుగాని!"

***

"అరుణా!.. ఇదిగో మీ నాన్నగారి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది!" ఆఫీసు నుంచొస్తూ అన్నాడు ఆనంద్!"

"నాన్నగారి దగ్గర్నుంచా?... ఏం రాశారు?" అంటూ భర్తకు మంచినీళ్లందించింది!

"ఏమో నాకేం తెలుసు? ... నేను కేరాఫ్ గాడిని... ఉత్తరం నీ పేర వచ్చింది!"

"చాల్లెండి! అయితే మాత్రం చదవకూడదా ఏమిటి?"

"భలేదానివే!.. లక్షరూపాయలు కట్నంయిచ్చి నన్ను కొనుక్కున్నదానివి... నీపేరన వచ్చిన ఉత్తరం చింపి చదివితే యింకేమన్నా ఉందా?... కొంపలంటుకుపోవూ?"

"ఇదిగో... మాట్లాడితే ఆ కట్నం గొడవ ఎత్తద్దని ఎన్నిసార్లు చెప్పాను మీకు?"

"ఎన్నిసార్లన్నా చెప్పు!... ఆ కట్నం అడిగాననేగా మీ నాన్నకు నామీద కోపం?... అయినా యిదంతా మీ అన్నయ్యే"

"మధ్యలో వాడేం చేశాడు?"

"ఏం చేశాడా?... నేనేదో ఫ్రెండుని కదాని... 'మా చెల్లెల్ని చేసుకుంటావా'ని అడిగాడు"... "సరే... చేసుకుంటాను," అన్నాను... దాంతో వాడెళ్లి మీనాన్నకేం చెప్పాడో తెలుసా?... ఆనంద్ నా ఫ్రెండు నాన్నా! ఆదర్శభావాలున్న వాడు యోగ్యుడు కానీ కట్నం తీసుకోడు అంటూ కోతలు కోశాడు!"

"అవేం కోతలు కావు!... కాలేజీ రోజుల్లో మీరిచ్చిన ఉపన్యాసాలే అవి!"

"ఉపన్యాసాలిచ్చినంత మాత్రాన అవన్నీ ఆచరణలో చూపించాలని రూలెక్కడన్నా ఉందా?"

"ఏమో! మీ ఆశయాలకీ ఆచరణకీ ఆమడ దూరముంటుందని మా అన్నయ్యకేం తెలుసు? అందుకే అలా చెప్పి ఉంటాడు!... ఏమైతేనేం? .. చివరకు మీరే నెగ్గారుగా! .. నాన్నగారు నానా అవస్థలూ పడి కట్నం డబ్బు కక్కారా లేదా?"


"అదేదో పెద్ద ఘనకార్యంలా చెప్తున్నావ్! ... ఆడబ్బు నాకోసం యిచ్చారా? ... నీ పెళ్లికోసం యిచ్చారు. ఒకవేళ నేను కట్నం లేకుండానే నిన్ను చేసికొన్నాననుకో మీ అందరి దృష్టిలో నేనేదో చవకబారు పెళ్లికొడుకనే తేలిక భావం ఉండేది! ... అందుకే ఆ కట్నం "

"సర్లేండి! ... ఎప్పుడో అయిపోయిన పెళ్లికి యిప్పుడు బాజాలెందుకుగ్గాని ఆ ఉత్తరంలో ఏముందో చెప్పండి!"

"మళ్లీ అదే మాటా! ... నేను చింపలేదు... చదవలేదు.. కావాలంటే కవర్ని ఎగ్జామిన్ చేసుకో! ఇదిగో కవరు... ఆ చదివేదేదో కాస్తపైకే చదువు... నేనే వింటాను... అ హ హ... వద్దులే. అది పుట్టింటి సీక్రెట్సేమో!"

## దేనికీ హంగామా?

ఎప్పటి కప్పుడు కొత్తదనం కోసం పాకులాడుతూ మనిషి ఏదేదో చేసేస్తుంటాడు. దీనికి ఉదాహరణగా ఇటీవల ఓ క్లబ్‌లో ఓ మహిళ కనిపించిన విధానాన్ని చెప్పుకోవచ్చు. హై సొసైటీకి చెందిన ఓ యువతి ఈ ఫోటోలో కనిపిస్తున్నది. ఈ క్లబ్‌లోని మహిళలంతా పాదరక్షల అడ్వర్టయిజ్‌మెంట్ కోసం ఇట్లా అంటే సంపూర్ణంగా నగ్నావతారమెత్తి, కేవలం పాదరక్షలే ధరించి, మరీ జనానికి కనువిందు చేశారు. ఈ క్లబ్ సభ్యురాళ్లలో అమెరికాలో ప్రసిద్ధులైన సారా జెసికా పార్కర్, లిండా ఇవేనగలిస్టా వంటి వారున్నారు. జనం దృష్టి అంతా పాదరక్షల మీదే వుండాలనిట ఈ హంగామా అంతా!



"చాల్లెండి! మీ సరసాలకి వేళాపాళా లేదు! ... నాన్నగారికి ఒంట్లో బాగాలేదట."

"అరే! ... అలాగా!... ఏదీ యిలా ఇయ్యి. నేను చదువుతాను 'అరుణకు ఆశీస్సులు! ఈ మధ్య మీ క్షేమ సమాచారాలు తెలీడం లేదు. నెల్లాళ్ల క్రితం నాకు గుండెలో నెప్పి వచ్చింది. డాక్టర్లు చూసి ఏవో మందులిచ్చారు. ఆందోళన పనికిరాదన్నారు.... బైపాస్‌సర్జరీ చేయిస్తే మంచిదన్నారు! ... పెద్దన్నయ్యకి రాస్తే అమెరికాలో కన్నా హైదరాబాద్‌లోనే చేయించవచ్చని రాశాడు... ఫీజు, వీలు చూసి పంపడానికి ప్రయత్నిస్తానన్నాడు. చిన్నన్నయ్య పరిస్థితి అంతంతమాత్రమే కదా! ... ఏం చెయ్యాలో తోచడం లేదు. వచ్చేనెల మొదటివారంలో ఆపరేషన్ చేయిస్తే మంచిదంటున్నారు... రిటైరయ్యాక వచ్చినదంతా పెట్టేసి నీ పెళ్లి చేసేశాను. పెన్షనుతో గడవకపోతుందా అనుకున్నాను.. కాని.. ఈ ఆపరేషనుకు... అల్లుడుగారికీ విషయాలేం తెలీనివ్వకు! నీ ఆరోగ్యం జాగ్రత్త..."

"అయ్యయ్యో! ... పాపం! నాన్న ఎంత బాధపడుతున్నారో, ఏమిటో?"

"అరెరే!... ఈ విషయాలు నాకు తెలీనివ్వద్దని రాశారే! ... తొందరపడి చదివేశాను. ఏం చెయ్యాలిప్పుడు?"

"నేనేం చెప్పగలనండీ!... నాన్నగారి బాధ్యతని అన్నయ్యలే తప్పించుకుంటుంటే ఆడదాన్ని యింకొకళ్లమీద ఆధారపడ్డదాన్ని నేనేం చేయగలను చెప్పండి!"

"ఈమాత్రం మీనాన్నకు తెలీదంటావా అరుణా! .. అయినా .. నీకు రాశారంటే "

"నేనేదో తవ్వి తలకెత్తుతానని కాదండీ! ... ఆర్థికంగా ఆదుకోలేకపోయినా ఆసరాగా దగ్గరుంటానని ఆయన ఆశ! ... ఇలాంటి స్థితిలో ఆయనక్కావల్సింది మనిషి సాయం మాట సాయం".

"అందుకని అక్కడికి వెడతానంటావా? "

"మీకిష్టమై, మీరు వెళ్లమంటేనే "

"అవునూ! .. ఒట్టి చేతుల్తో నువ్వెళ్లి అక్కడేం చేయగలవు?"

"ఏం చెయక్కర్లేదండీ! .. కన్నబిడ్డ పక్కనుంటే తల్లిదండ్రులకి కొండంత ధైర్యమొస్తుంది!"

"సరే!... అలాగే వెళ్లు... మరి నా సంగతి... నన్ను చూస్తే మీ నాన్నగార్కి కోపం కదా!... నా మూలాన్న ఆయన పెన్షను బెనిఫిట్సన్నీ ఖర్చైపోయాయని!"



## మాధురి తల్లయింది!

బాలీవుడ్ నటి మాధురీనేనేకు ఓ బుల్లి బాబు పుట్టాడు. భర్తతో పాటు సెలవులు గడిపేందుకని వెళ్లింది మాధురి. తల్లీ, పిల్లాడూ క్షేమంగా వున్నారు. మాధురి తల్లి కూడా అక్కడే వుంది-మనవణ్ని చూసి ఉబ్బితబ్బిబ్బవుతూ. మాధురీ. భర్త శ్రీరామ్‌నేనే బాబును చూసి భలేగా ఎగ్జయిట్ అవుతున్నాట్ట. మాధురి అభిమానులకు మాత్రం తమ 'చంద్రముఖి' తల్లి అయినందని విన్నా నమ్మకం కుదరటం లేదట!

"అదేం మాటండీ!.. ఆడపిల్ల పెళ్లికోసం ఖర్చు చేయడం ఏ తండ్రికైనా తప్పదు కదా!... కాదంటే మీరు కట్నం తీసుకోకపోతే సగంపైగా ఖర్చు తగ్గేది కదాని ఆశపడి ఉంటారు... అంతే!"

"అంతేనంటావా...?"

"అంతకన్న యింకేముంటుందండీ!.. మీరూ వస్తే ఆయనెంత సంతోషిస్తారో "

"సరే! ... అయితే... చూద్దాంలే!"

***

"తాయారూ!... అప్పుడే అయిదో తారీకొచ్చేసింది!... ఆపరేషను చేయించుకోవాలంటే యింకా అయిదురోజులే గడువు... పరిస్థితులు చూస్తుంటే ఆ అవకాశం కన్పించటం లేదు."

"అలా ఎందుకనుకుంటారు? .. మన అదృష్టం బాగుంటే అసలు ఆపరేషను అవసరమే ఉండదేమో! అన్నింటికీ ఆ దేవుడే వున్నాడు! ... మీరు ధైర్యంగా వుండండి!"

"నిజమే!... తాయారూ!... ఇన్నేళ్లు నీతో కాపరం చేసినా నీకున్న ధైర్యంలో సగం సగం కాకపోయినా నాలుగో వంతైనా నాకబ్బలేదే! అవున్లే! నీ పూజా పునస్కారాలే నీకా మనోబలాన్నిస్తున్నాయి. నిజమే!... దిక్కులేని మనబోటి వాళ్లకు దేవుడే దిక్కు!"

"అవునూ!... అమ్మాయిక్కూడా ఉత్తరం రాశామన్నారు కదా!... ఎన్నాళ్లయింది రాసి?"

"పదిరోజులైంది! ఏం?.. అమ్మాయి జాబు రాయలేదేమిటానుకుంటున్నావా? ... పిచ్చిదానా!... పున్నామ నరకం నుంచి తప్పించేందుకు పుత్రులుండాలనే శాస్త్రాలు ఘోషిస్తాయి. చచ్చాక సంగతేమో కాని, బతికుండగానే మన బాధ్యతను ఆ కన్న కొడుకులే పట్టించుకోకబోతే యిక అమ్మాయి మొగుడు పట్టించుకుంటారని భ్రమపడుతున్నావా తాయారూ?"

"అది కాదండీ!... అమ్మాయికి మీరంటే వల్లమాలిన ప్రేమ! ... అలాంటిది అది రావడం మాటెలా వున్నా కనీసం జాబైనా రాయలేదేమిటాని "

"పిచ్చిదానా! అమ్మాయికి ఆపేక్ష ఉన్నంత మాత్రాన అది రావడానికెన్ని ఆంక్షలున్నాయో? పెళ్లయ్యాక అది మనమ్మాయెలా అవుతుంది? ... అల్లుడుగారికి అర్థాంగి! అతని అనుమతి లేందే అడుగు కూడా ముందుకేయలేదు! పైగా కట్నంలో పైసా తగ్గించటానికి ఒప్పుకోని అతగాడికి మనమీద జాలెందుకుంటుందే..."

"పోన్లేండి... పరాయి పిల్లాడు.. అతన్ని అనుకోవడమెందుకు?"

"అదేమిటి తాయారూ!... వాకిట్లో ఏదో ఆటో ఆగినట్టుందే!... చూడు."

"అమ్మాయొచ్చిందండీ!.. రామ్మా... అరుణా!... రా!" అంది తాయారమ్మ సంబరపడిపోతూ!

"నాన్నా!.. ఎలా ఉన్నారిప్పుడు?... ఏమ్మా? ... ఆపరేషను చేయాల్సిందేనన్నారా!"

"నమస్కారం మామయ్యగారూ!"

"ఎవరూ!... ఆనందా!... నువ్వా వచ్చావా నాయనా! ... చాలా సంతోషం."

"అహహ!.. మీరు లేవకండి!.. యిప్పుడెలా ఉంది మీ ఒంట్లో?"

"ఆఖరి క్షణందాకా ఈయనొస్తున్నట్లు నాక్కూడా చెప్పలేదు నాన్నా!... ఆయన పన్లన్నీ యిలాగే వుంటాయి."

"పోన్లే అమ్మా!... అతనొచ్చాడంటే నాన్నగారికెంత సంతోషంగా ఉందో చూడు!... రండి!.. ముందు కాళ్లు కడుక్కోండి!... అమ్మాయ్!.. అబ్బాయిని లోపలికి తీసికెళ్లు!"

***

"తాయారూ! .. ఆనాడు బలవంతంగా కట్నం

తీసుకొని బాధపెట్టినా, కన్నకొడుకులకన్నా అల్లుడే నయం కనీసం చూడ్డానికైనా వచ్చాడు. అంతే చాలు!"

"ఉష్!... నెమ్మదిగా మాట్లాడండి!... అబ్బాయి స్నానం చేసి వస్తున్నాడు!... అరుణా!... టిఫిను పట్టుకెళ్లు!"

"అయితే ఆపరేషను చేయాల్సిందేనన్నారా మావయ్యగారూ?" ... టిఫిను తింటూ అడిగాడు ఆనంద్!

"సాధ్యమైనంత త్వరలో చేస్తే మంచిదన్నారు నాయనా!... ఈనెల పదోతారీఖు డేటిచ్చారు... మనకు అనుకూలిస్తే వెళ్లచ్చు!"

"అనుకూలించడాని కేముందండీ!... శేఖర్ రావడానికి వీలువడకపోతే చిన్న బావమరిదీ, మేమూ ఉంటాం!"

"అదికాదు బాబూ!... ఆపరేషనుకు "

"ఆ.. ఆపరేషనుకు ఆగిపోయారేం?... చెప్పండత్తయ్యా!"

"ఏం లేదండీ!... డబ్బు సర్దుబాటు కాలేదట!... పాపం... చిన్నన్నయ్య ఓ అయిదువేలు పంపాడట... ఆపరేషను టైముకు వస్తానన్నాడట!"

"అలాగా...!" అంటూ ఆగిపోయాడు ఆనంద్!

అతనింకేం చెప్తాడోనని ఆశగా, ఆసక్తిగా, ఆత్రుతగా ఎదురుచూశారా ముగ్గురు! క్షణంసేపు గంభీర వాతావరణంలో నిశ్శబ్దంగా గడిచింది.

"కాఫీ తీసికో బాబూ!" అంది తాయారమ్మ గారు.

"మావయ్యగారూ!... ఆపరేషనుకు మీరు సిద్ధమేనా?" హఠాత్తుగా అడిగాడు ఆనంద్!

"ఆయన సిద్ధమైతే ఏం లాభం బాబూ!... డబ్బు సర్దుబాటు కావాలిగా!... దాదాపు లక్షదాకా అవుతుందిట. అలా అలా ఓ యిరవై వేలు పోగుచేసుకున్నాం!"

"మావయ్యగారూ!... ఇదుగో యిదేమిటో చూడండి!" అంటూ ఆయన చేతికో కవరందించాడు!

"నాయనా!... ఆనంద్!... ఏమిటిది? లక్షరూపాయల డ్రాఫ్టా?... ఈ డబ్బు ?"

"మీదే మావయ్యగారూ!"

"నాదా?... ఏమిటయ్యా నువ్వనేది?"

"అవును.. అది మీ రిటైర్మెంటు తాలూకు బెనిఫిట్స్!... పెళ్లిలో నాకిచ్చారు... గుర్తుందా?... జాగ్రత్తగా దాచు నాయనా అంటూ!"

"ఏమిటయ్యా! నువ్వనేది? .. అది నీకు కట్నంగా యిచ్చిన సొమ్ము!"

"అవును మావయ్యగారూ!... దాన్ని నేను కట్నం పేరుతోనే తీసికొన్నాను... అప్పుడు మీరంతా నన్ను తేలికగా, చులకనగా, హీనంగా చూశారు. ఉపన్యాసాల్లో నేను చెప్పేదంతా కల్లబొల్లికబుర్లేనన్నారు. .. నిజమే!... నేను మీ అమ్మాయిని పైసా కట్నం లేకుండా చేసుకుంటానని మిమ్మల్ని నమ్మించాడు శేఖర్!... నాకు ఆదర్శాలు, ఆశయాలు ఉన్నమాటా నిజమే!... కాని ఆనాడు కట్నం తీసికోడానికో కారణముంది!"

"ఏమిటండీ?,... కనీసం నాతోనైనా చెప్పలేదేమండీ ఎప్పుడూ?"

"నిజమే! అరుణా!... నీక్కూడా చెప్పలేదు.. ఇప్పుడు చెప్తా!... శేఖర్, నేను కలిసే చదువుకున్నాం. అతని మనస్తత్వం, ఆలోచనలు నాకు బాగా తెలుసు! తన సొమ్ము ఖర్చవకుండా, వీలైనంతవరకూ యితరుల నుంచి లాగాలనే తత్వం అతనిది! మన సంబంధం ఖాయమైనాక ఆలోచించాను. మీనాన్న రిటైరైనప్పుడొచ్చిన డబ్బంతా ఆయన దగ్గరే ఉంటే.. మీ అన్నయ్య ఏదో వంకతో దాన్ని చేజిక్కించుకుంటాడు. మీ అమ్మా, నాన్నా, అతన్ని కాదనలేరు!... లేదా మీ చిన్నన్నయ్య కావాలంటాడు! అందుకనే... కట్నం యిస్తేనే చేసుకుంటానని ఆఖరి క్షణంలో పేచీ పెట్టాను. ఏం చేస్తాడు?... గత్యంతరం లేక మావయ్యగారు డబ్బు యిచ్చేశారు! ఆ డబ్బులో ఒక్కపైసా కూడా ఖర్చుచేయకుండా, వెంటనే నీకు కూడా తెలీకుండా, ఫిక్స్‌డ్‌లో వేసేశాను.. మావయ్యగారు రాసిన ఉత్తరం చూశాక, వడ్డీని అట్టేపెట్టేసి, అసలు తీసికొచ్చా! ఆయన సొమ్ము ఆయన కవసరమైన సమయంలో అందించాలని"

"నాయనా!... ఆనంద్!.. నిజంగా నువ్వు"

***

"దేవుడంటారు కదూ మావయ్యగారూ!... కాదు... నేనూ మనిషినే... నమ్ముకున్న ఆదర్శాలను ఆచరించేవాడ్ని!"

"కన్నకొడుకుల్నే మరిపించావు బాబూ!"

"అలానకండత్తయ్యా!... కొడుకులా అల్లుళ్లా అన్నది కాదు ప్రశ్న!... మనిషి మనస్తత్వాలు ముఖ్యం!"

"ఈ డ్రాఫ్టు తెస్తున్నట్టు కనీసం నాకైనా చెప్పలేదేమండీ?"

"పిచ్చి అరుణా!.. నేను చేస్తున్నది మంచిపనని నా మనసుకు తోచింది. ఇలా గోప్యంగా చేయాల్సినవి మంచిపనులే కాని... దుర్మార్గాలు కావు..."

"నాయనా! ఆనంద్!... నాకిప్పుడు వెయ్యేనుగుల బలమొచ్చింది... నాకిక ఏ ఆపరేషను అక్కర్లేదు..."

"ఆమాట చెప్పాల్సింది మీరు కాదు మావయ్యగారూ!... డాక్టర్లు!... లేవండీ!... హాస్పిటల్‌కెళ్లి చెకప్ చేయించుకొద్దాం!..."

■

## ఇంత సింపులా?

**బాలీవుడ్** నటి సుస్మితాసేన్ చేసిన 'మైం హూం నా?' (నేనున్నాగా?) చిత్రం షూటింగులు మనాలిలో జరిగినప్పటి సంగతి. బ్రేక్ సమయాల్లో సుస్మిత మామూలుగా ఓ ఫార్మల్ గౌన్, లేదా పాంట్ సూట్ మీద మింక్ కోట్లతో కనిపించేదట. యూనిట్ వారు ఆమె నిరాడంబరంగా వుండటం చూసి ఆశ్చర్యపోయారట. "తారలనగానే కళ్లు మిరుమిట్లు గొలిపేలా ఎప్పుడూ వుండాలనుకోకూడదు. మేమూ మనుషులమేగా! కానీ ఎక్కడెలా వుండాలో ప్రపంచం చూసి నేర్చుకున్నాను. మరీ గొప్పగా కాకపోయినా సుమారుగా వుండటం అవసరం" అంటూంది సుస్మిత కూల్‌గా.

